క్లుప్తంగా

జాతీయ జెండాలు అందించాలి



వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

జ్యోతినగర్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో జాతీయ భావం నింపేందుకు ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడానికి 5వేల జాతీయ జెండాలు అందించాలని ఎన్టీపీసీ అధికారులకు వినతిపత్రం అందించారు. ఎన్టీపీసీ రామగుండం పరిపాలనా భవనంలోని సీఎఎస్సార్ అధికారులకు శనివారం ఎస్సీ మోర్చా ప్రధానకార్యదర్శి కాసిపేట శివాజీ, మహిళామోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమారపు లావణ్య, నాయకులు వినతిపత్రం అందించారు. పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మీనర్సయ్య, శివరామ్, సునీల్, సురేందర్, శివ, అజయ్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ప్రతినిధి

ధర్మారం: కల్కిభగవాన్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో శనివారం వృద్ధులకు కల్కిభగవాన్ ప్రతినిధి పుస్కూరి రామారావు ఆధ్వర్యంలో 216 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. భగవాన్ సభ్యులు కరేటి వేణుమాధవ్, శ్రీనివాస్, దేవి రాజలింగయ్య, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌కు చేరిన ఎస్సారెస్పీ సాగునీరు



సుల్తానాబాద్: ఎస్సారెస్పీ నీరు కాలువల ద్వారా జూలపల్లి, ఎలిగేడు మీదుగా సుల్తానాబాద్‌కు అక్కడి నుంచి శ్రీరాంపూర్, ఓదెలకు చేరనున్నాయి. శనివారం సుల్తానాబాద్‌కు సాగునీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు చెప్తున్నారు.

నిత్యావసరాలు అందజేత



నిత్యావసరాలు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

రామగిరి: మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన సందనవేన బానయ్యకు శనివారం లయన్స్ క్లబ్ సభ్యులు నిత్యావసరాలు అందజేశారు. హమాలీగా పనిచేస్తున్న బానయ్య గ్రానైట్ రాయి పడటంతో రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్‌లో సర్జరీ జరగడంతో ఇంటి వద్దే ఉంటున్నాడు. వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ సభ్యులను సంప్రదించారు. లయన్స్ క్లబ్ సభ్యులందరూ కలిసి బానయ్యకు నిత్యావసరాలు అందజేశారు. మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ, అబ్బు కేశవరెడ్డి, మేకల శరణ్య, దోర్ల శ్రీనివాస్, గాండ్ల మోహన్, చందుపట్ల ప్రతాప్‌రెడ్డి, మేకల మారుతి, కళాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారునికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న మేకల శ్రీధర్‌యాదవ్

గోదావరిఖనిటౌన్: నిరుపేద క్రికెట్ క్రీడాకారుడు షానవాజ్ హుస్సేన్‌కు పట్టణంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ) ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో శనివారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్‌యాదవ్ రూ.10వేలు అందజేశారు. శ్రీధర్‌యాదవ్ మాట్లాడుతూ హుస్సేన్‌కు క్రికెట్ క్రీడలో మంచి నైపుణ్యం ఉందన్నారు. ఆర్థికంగా ప్రోత్సాహమిస్తే మంచి ప్రతిభ కనబరుస్తాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఎన్సీపీ జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్నకుమార్, నాయకులు సంకె రాజు, డాక్టర్ గూడసాయి చందర్, చెన్నూరి నాగరాజు, మక్బూల్ పాల్గొన్నారు.

ఆవిష్కరణలు కేరాఫ్ ప్రశాంత్

- మూడుసార్లు వరల్డ్ రికార్డు
- ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరిన్ని ఆవిష్కరణలు చేస్తానంటున్న 'ఖని' యువకుడు



ప్రశాంత్ పొందిన వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్స్



అప్పటి కలెక్టర్ సంగీత సత్యనారాయణ చేతుల మీదుగా వరల్డ్ రికార్డు అందుకుంటున్న ప్రశాంత్ (ఫైల్)

గోదావరిఖనిటౌన్: ఏదైనా చేయాలనే తపన, ఆలోచన ఆ యువకుడిది. అద్భుత ఆవిష్కరణలు చేస్తూ మూడుసార్లు వరల్డ్ రికార్డుల్లోకి ఎక్కాడు. ఇటు కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తూనే ఆవిష్కరణలు చేస్తున్నాడు. ఇప్పుడు తక్కువ ధరకే లభించేలా ఓ అద్భుత ఆవిష్కరణ రూపొందించాడు. కొబ్బరి తురుమును అతి సులువుగా తీసే ఓ మిషన్‌ను తయారు చేశాడు గోదావరిఖనికి చెందిన బోసెట్టి భగత్ ప్రశాంత్. తిలక్‌నగర్‌కు చెందిన భగత్ ప్రశాంత్ తండ్రి సైకిల్ రిపేరు షాపు నడుపుతున్నాడు. భగత్ డిప్లొమా ఎలక్ట్రానిక్స్, డిగ్రీ బీకాం చదివాడు. ప్రస్తుతం ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో కాంట్రాక్ట్ కార్మికునిగా పని చేస్తున్నాడు.

మూడుసార్లు వరల్డ్ రికార్డు..

గతంలో పనికిరాని వస్తువులతో రోబోను, రిమోట్‌తో జాతీయ జెండాను ఎగురవేయడం, ఎలక్ట్రిక్ బైక్ తయారు చేయడంతో పాటు బైక్ పిస్టన్ ఎయిర్ మిషన్ తయారు చేయగా మూడుసార్లు వరల్డ్ రికార్డులు సాధించాడు. అప్పటి కలెక్టర్ సంగీత సత్యనారాయణ చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్నాడు. అయితే అందరు కొబ్బరి తురుమును తయారు చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారని, మార్కెట్‌లోని మిషన్స్ ఎక్కువ ధర ఉండటంతో తాను ఆ మిషన్ తయారు చేయాలనే ఆలోచనతో సులువుగా కొబ్బరి తురుమును తీసుకునేలా తక్కువ ధరతో మిషన్ తయారు చేశాడు. ఈ మిషన్‌ను తయారు చేయడానికి ఏసీ మోటార్ 230 వాట్స్, 50హెచ్‌జెడ్, ఆర్‌పీఎం 2200, స్టీల్ బ్లేడ్, స్విచ్, రెగ్యులేటర్, ప్లాస్టిక్ డక్కన్, ప్లాస్టిక్ బేషన్లను



కొబ్బరి తురుము తీసే మిషన్‌తో ప్రశాంత్

ఉపయోగించానని, తక్కువ ధరకే మిషన్ అందిస్తానని భగత్ తెలిపాడు. కాగా స్థానికులు భగత్ నూతన ఆవిష్కరణలను అభినందిస్తున్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరిన్ని ఆవిష్కరణలు రూపొందిస్తానని అంటున్నాడు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాం

మంథని: నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటామని, ప్రజాసమస్యల పరిష్కారానికే జననాడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు తెలిపారు. మండలంలోని గుంజపడుగు గ్రామంలో శనివారం నిర్వహించిన జననాడి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజా సమస్యలు వింటూ ప్రజల వద్దే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. పలు సమస్యలకు సంబంధించి ప్రజలు ఇచ్చిన వినతిపత్రాలను స్వీకరించారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనారోగ్యంగా ఉన్న పేషెంట్ల వివరాలు తెలుసుకొని, ఆసుపత్రి వివ



సమస్యలు వింటున్న దుద్దిళ్ల శ్రీనుబాబు

రాలు తెలుసుకొని మెరుగైన వైద్యసేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడికి సన్మానం



సన్మానిస్తున్న ఆర్జీ–2 జీఎం సూర్యనారాయణ

గోదావరిఖని: ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ శనివారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. సింగరేణిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఉద్యోగుల సంక్షేమం తదితర విషయాలపై చర్చించారు. అధికార ప్రతినిధి రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

కేంద్ర కార్యవర్గ సమావేశం విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: కొత్తగూడెం హెచ్‌ఎంఎస్ కార్యాలయంలో ఈనెల 21న నిర్వహించనున్న కేంద్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని హెచ్‌ఎంఎస్ ఆర్జీ–2 ఏరియా ఉపాధ్యక్షుడు కొమ్ము మధునయ్య, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్ పిలుపునిచ్చారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ హెచ్‌ఎంఎస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ హాజరవుతారని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై చర్చించడం, బ్రాంచ్ కమిటీల పునర్నిర్మాణం, కార్మికులకు లాభాల వాటా చెల్లించడం తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న హెచ్‌ఎంఎస్ నాయకులు

సమావేశంలో ఆర్జీ–1, 2, 3 ఏరియా బ్రాంచ్ కమిటీ సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, ఓసీపీ–1, 2 ఏఎల్‌పీ పిట్ కమిటీ నాయకులు సకాలంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆర్జీ–2, 3 ఏరియా బ్రాంచ్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ట్రినిటిలో 'ఎల్లో' డే



వేడుకల్లో చిన్నారులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి ప్రైమరీస్కూల్‌లో శనివారం ఎల్లో డే కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు పసుపురంగు రంగు దుస్తులను ధరించారు. పసుపురంగు వస్తువులతో పాటు అరటిపండ్లు, నిమ్మకాయ, అనాసపండ్లు, మామిడిపండ్లను ప్రదర్శించారు. బొమ్మలు, అలంకార వస్తువులను చార్ట్ పేపర్‌పై డ్రాయింగ్ వేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి, ప్రిన్సిపాల్ కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఇల్లు నిర్మించుకున్న వారికి పట్టాలివ్వాలి

గోదావరిఖని: ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న పేద ప్రజలకు పట్టాలివ్వాలని సీపీఎం రాష్ట్ర నేత టి.సాగర్ డిమాండ్ చేశారు. సీపీఎం శిక్షణ తరగతులను శనివారం ఆయన ప్రారంభించారు. ఎల్.బాలకృష్ణ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా, జెండా ఎగురవేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండేళ్ల నుంచి రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉటున్నారన్నారు. వారికి ప్రభుత్వం సదుపాయాలు కల్పించాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

● బస్సుల అద్దెపై 10శాతం రాయితీ

గోదావరిఖనిటౌన్: శ్రావణ మాసం సందర్భంగా వివాహ, విహార తదితర కార్యక్రమాలకు బస్సులు అద్దెకు ఇస్తున్నామని, అద్దెపై 10శాతం రాయితీ వర్తింపజేస్తున్నామని గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.నాగభూషణం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5 నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు రాయితీ సౌకర్యం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగలవారు 99081 38036, 79898 47927 మొబైల్ నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

● కల్కిభక్తుల సేవా కార్యక్రమాలు

ధర్మారం: మండల కేంద్రంలో ఆగస్టు 15న కల్కిమాత జన్మదినాన్ని పురస్కరించుకుని పరంజ్యోతి మానవసేవా సమితి ఆధ్వర్యంలో కల్కిభగవాన్ భక్తులు వివిధ రకాల సేవ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కల్కి భగవాన్ ప్రతినిధి పుస్కూరి రామారావు తెలిపారు. శుక్రవారం కల్కి ఆలయంలో భక్తులు మొక్కలు నాటారు.

● దుప్పట్లు, నోట్‌బుక్స్ పంపిణీ

పాలకుర్తి: మండలంలోని జయ్యారంలో ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన దుప్పట్లు, నోట్‌బుక్స్, కార్పెట్లు శనివారం పంపిణీ చేసినట్లు హాస్టల్ వార్డెన్ సంపత్‌కుమార్ తెలిపారు.

● ఇసుక లారీ పట్టివేత

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని నీరుకుల్ల మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని శనివారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై శ్రావణ్‌కుమార్ వివరాలు వెల్లడించారు. నీరుకుల్ల అనుబంధ గ్రామం కోమండ్లపల్లికి చెందిన పూసాల రవి, పూసాల రోడ్‌కు చెందిన చొప్పరి శివ కలిసి వికారాబాద్‌కు చెందిన లారీ ఓనర్ కం డ్రైవర్ ముదావత్ లక్ష్మణ్‌కు చెందిన లారీలో జేసీబీతో నింపి అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిపారు. అందిన సమాచారం మేరకు ఇసుక లారీని పట్టుకొని పూసాల రవి, చొప్పరి శివ, ముదావత్ లక్ష్మణ్, జేసీబీ డ్రైవర్ మహేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

● ఆలయాలకు పూలమొక్కల పంపిణీ

సుల్తానాబాద్: ఆలయాల్లో పూల మొక్కలు పూజకు ఉపయోగపడుతాయని శివాలయం కమిటీ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. శ్రావణమాసం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం డైరెక్టర్లకు పూల మొక్కలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. నాయకులు గాజుల రాజమల్లు, డైరెక్టర్లు చేపూరి రవీందర్‌గౌడ్, రాజు, మాజీ ఎంపీటీసీ సురేశ్, అరుణ్, శ్రీనివాస్, వెంకన్న, శ్రీనివాస్‌గౌడ్, భూమయ్య, రామ్మూర్తి పాల్గొన్నారు.

● బీజేవైఎం నూతన కార్యవర్గం

పెద్దపల్లిరూరల్: బీజేవైఎం పట్టణ నూతన కార్యవర్గాన్ని శనివారం పార్టీ పట్టణ అధ్యక్షుడు వంశీకృష్ణ ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా మంథెన సాయికిరణ్, అనాసి వంశీ, ఉపాధ్యక్షులుగా గణేశ్, వంశీ, మహేశ్, కృష్ణవినోద్, రవితేజ, కీర్తి వెంకటేశ్‌ను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

● బీసీ రిజర్వేషన్లు పెంచాలి

సుల్తానాబాద్: బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆరె మహేందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. నాయకులు రాజేశ్‌కుమార్, దశరథం పాల్గొన్నారు.

● బీఆర్‌ఎస్ సీనియర్ నేత మృతి

జూలపల్లి: బీఆర్‌ఎస్ మండల మాజీ కన్వీనర్, తెలంగాణ ఉద్యమకారుడు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రేచవేని శ్రీనివాస్ అనారోగ్యంతో వెంకట్రావుపల్లెలోని స్వగృహంలో మృతి చెందాడు. కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతుండగా శనివారం మరణించారు. శ్రీనివాస్ మృతిపై మాజీ జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, మండల మాజీ అధ్యక్షులు కూసుకుంట్ల రామాదేవి, రాంగోపాల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నర్సింహయాదవ్, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దండె వెంకటేశం, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, జూలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్ సంతాపం తెలిపారు.

● బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా అంజయ్య

ధర్మారం: మండల బ్రాస్‌బ్యాండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా మండలంలోని పత్తిపాకకు చెందిన ఎదుల్ల అంజయ్యను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మారంలో మండల బ్రాస్‌బ్యాండ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కాదాసి శ్రీను, ఉపాధ్యక్షులుగా లావుడ్య మోహన్‌నాయక్, ఎండీ పకీర్‌పాషా, ప్రచార కార్యదర్శిగా సున్నం లక్ష్మణ్, కోశాధికారిగా గోలివాడ స్వామితో పాటు పది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

● నూతన విద్యావిధానంలో పాఠాలు బోధించాలి

గోదావరిఖనిటౌన్: ఉపాధ్యాయులు నూతన విద్యా విధానంలో, ప్లే వే మెథడ్‌లో విద్యార్థులకు పాఠాలు బోధించడంతో వారు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చదువుతారని రామగుండం ఎంఈవో ఆరెపల్లి రాజయ్య అన్నారు. స్థానిక కళ్యాణ్‌నగర్‌లోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో శనివారం నిర్వహించిన బాల్ మేళా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పిల్లలు ప్రదర్శించిన వివిధ రకాల వస్తువులను ఆయన పరిశీలించి అభినందించారు.

● కార్మికుడికి ఘన సన్మానం

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో మెకానికల్ విభాగంలో ఫిట్టర్‌గా పనిచేసి శనివారం ఉద్యోగ విరమణ పొందిన కాంట్రాక్ట్ కార్మికుడు గొల్లపల్లి సుధాకర్‌ను ఘనంగా సన్మానించారు. కంపెనీ హెచ్‌ఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుధాకర్‌ను సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, హెచ్‌ఆర్ అధికారులు సదానందం, కట్టకోల శ్యాంకుమార్, విజయలక్ష్మి, కార్మికులు బత్తిని సతీశ్, తీగల తిరుపతి, వెంకటేశ్, సాధిక్‌పాషా, ఆకుల కొమురయ్య, సత్యనారాయణ, బూర్ల శ్రీను, మల్లయ్య పాల్గొన్నారు.



రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామం గోదావరినది ఒడ్డున రూ.9.87లక్షల వ్యయంతో నిర్మించిన వైకుంఠధామం వినియోగానికి ముందే శిథిలావస్థకు చేరింది. తలుపులు, కిటికీలు, పైనున్న రేకులు, ఎదుట ఉన్న బోర్‌వెల్ హ్యాండిల్ చోరీకి గురయ్యాయి. సంబంధిత అధికారులు వైకుంఠధామాన్ని పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. – కల్వల కొమురయ్య, స్థానికుడు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 97053 46608

రైల్వే సమాచారం (రామగుండం)

రామగుండం నుంచి ప్రతీ ఆదివారం బల్లార్షా, వరంగల్ వైపు రాకపోకలు సాగించే వారాంతపు రైళ్లు

బల్లార్షా వైపు..

దాణాపూర్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం గం.01.28లకు
అండమాన్ ఎక్స్‌ప్రెస్ రాత్రి గం.06.59లకు
ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ అర్ధరాత్రి గం.12.49లకు

వరంగల్ వైపు..

గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం గం.09.26లకు
దాణాపూర్ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం గం.4.42లకు
అండమాన్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం గం.2.53లకు



ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

గోదావరిఖని: ఏరియా ఆసుపత్రిలో కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–1 ఉపాధ్యక్షుడు సదానందం కోరారు. ఆసుపత్రి ఏసీఎంవో డాక్టర్ కిరణ్‌రాజ్‌కుమార్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం రీజియన్‌లో 13వేల కార్మిక కుటుంబాలు నివాసముంటున్నాయని, వైద్య సదుపాయాలు అంతంత మాత్రమే ఉన్నాయన్నారు. శాశ్వత పిల్లల వైద్యులను నియమించాలని, డ్యూటీ డాక్టర్లు లేరని, కాంట్రాక్ట్ బేసిస్ వైద్యులు కార్మికులపై దుసురుగా ప్రవర్తిస్తున్నారన్నారు. రూ.కోట్లు ఖర్చుచేసి అల్ట్రాసౌండ్ యంత్రం కొనుగోలు చేసిన యాజమాన్యం రేడియాలజీ లేకపోవడం మూలంగా నిరుపయోగంగా మారిందన్నారు. ఫార్మసిస్టుల కొరత మూలంగా



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

డాటా ఎంట్రీలో జాప్యం జరుగుతోందన్నారు. డాక్టర్ల పేరు, వారి స్పెషలైజేషన్‌తో కూడిన నేమ్ బోర్డ్ డాక్టర్ గది బయట, టేబుల్ మీద పెట్టాలని కోరారు. అలాగే మరుగుదొడ్ల సమస్య విపరీతంగా ఉందన్నారు. నాయకులు పోచయ్య, సమ్మయ్య, శ్రీనివాస్, రమేశ్, అశోక్ చక్రవర్తి, సుశీల ఉన్నారు.

పన్నూర్‌లో సింగరేణి సోలార్ లైట్ల బిగింపు

రామగిరి: మండలంలోని పన్నూర్ గ్రామంలో శనివారం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సోలార్ లైట్లను యాజమాన్యం బిగించింది. సింగరేణి నిర్వాసిత గ్రామమైన పన్నూర్‌లో సోలార్ లైట్లు, గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని మాజీ ఎంపీటీసీ చిందం మహేశ్ సింగరేణి అధికారులను కోరారు. ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–1 ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా రెమిడేషన్ ప్లాన్ కింద జీఎం ఎస్.సుధాకర్‌రావు, ఓసీపీ–1 పీవో ఎస్.రాధాకృష్ణ సోలార్ లైట్లను మంజూరు చేశారు. గ్రామంలోని ఆలయాల పరిసరాలు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల వద్ద లైట్లను బిగించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న చిందం మహేశ్

పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గెలిపించండి

సుల్తానాబాద్: పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తనను జిల్లా పద్మశాలీ సంఘం సభ్యులు ఆదరించి రాష్ట్ర అధ్యక్షుడిగా గెలిపించాలని అభ్యర్థి వల్లకాటి రాజ్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న పద్మశాలీ సంఘం అధ్యక్ష పదవికి జరగనున్న ఎన్నికల్లో మగ్గం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేశ్, ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు యాదగిరి, జిల్లా సంఘం



రాజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

నాయకులు కొలిపాక సత్తయ్య, సామల హరికృష్ణ, బూర్ల ధనుంజయ్, తుమ్మ రాములు, సామల రాజేంద్రప్రసాద్, అడిచెర్ల స్వతంత్ర కుమార్, దూడం ఆంజనేయులు, మెరుగు వెంకటేశ్, దూడం లింగమూర్తి, యెల్లె రాజు, సుంక శ్రీధర్, జంజిరాల లక్ష్మణ్, అరుణ్, శివ, భూమయ్య పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

పెద్దపల్లిరూరల్: పంచాయతీ కార్మికుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి సీతక్కను కలిసి పంచాయతీ కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపాలని కోరినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది



మాట్లాడుతున్న ముత్యంరావు

నెలలుగా వేతనాలందక పంచాయతీ కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, బకాయి వేతనాలు చెల్లించాలన్నారు. నాయకులు రవీందర్, ఎండీ ఖాజా, లక్ష్మణ్, నాగయ్య, నరేశ్, అశోక్, తిరుపతి, రాజయ్య, శ్రీనివాస్, వెంకటేశ్, బాబన్న, దేవేందర్, ప్రేంకుమార్, మహేశ్ ఉన్నారు.

లక్ష వస్త్రంతో ప్రత్యేక పూజలు

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయంలో పారిశ్రామికవేత్త పల్లా సంతోష్ లక్ష వస్త్రంతో ప్రత్యేక పూజలు చేశారు. రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు అన్నపూజ నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, డైరెక్టర్ రవీందర్, లింగమూర్తి పాల్గొన్నారు.